# భారతదేశంలో ఖనిజ వనరులు

1. భారతదేశంలో కెల్లా అతిపెద్ద బొగ్గు క్షేత్రం ఏది?
   ఎ) ఝరియా  బి) రాణిగంజ్
   సి) సింగరేణి  డి) టాల్చేర్
2. దోనిమలై ఏ గనులకు ప్రసిద్ధి?
   ఎ) ఇనుము  బి) బాక్సైట్
   సి) రాగి  డి) మాంగనీస్
3. భారతదేశంలో అత్యధికంగా ఉప్పును తయారు చేస్తున్న రాష్ట్రమేది?
   ఎ) ఒరిస్సా  బి) ఆంధ్రప్రదేశ్
   సి) గుజరాత్  డి) తమిళనాడు
4. భారతదేశంలో బొగ్గు నిల్వలు ప్రధానంగా ఏ తరగతికి చెందినవి?
   ఎ) బిట్యూమినస్ కోకింగ్
   బి) బిట్యూమినస్ నాన్ కోకింగ్
   సి) ఆంథ్రసైట్ డి) లిగ్నైట్
5. ఆంధ్రప్రదేశ్‌లోని ఈ జిల్లాలో బొగ్గు నిల్వలు లేవు?
   ఎ) ఖమ్మం  బి) ఆదిలాబాద్
   సి) పశ్చిమగోదావరి  డి) గుంటూరు
6. ఆంధ్రప్రదేశ్‌లోని ద్వారకాతిరుమల ప్రాంతంలో ఏ ఖనిజం లభిస్తుంది?
   ఎ) సున్నపురాయి  బి) ఆంటిమొని
   సి) ఫైర్‌క్లే  డి) ఇనుము
7. అల్యూమినియం కర్మాగారాలు వేటికి సమీపం లో స్థాపిస్తారు?
   ఎ) విద్యుచ్ఛక్తి కర్మాగారాలు బి)బాక్సైట్ గనులు
   సి) విమాన పరిశ్రమలు  డి)రేవు పట్టణాలు
8. మాంగనీస్‌ను ప్రధానంగా ఏ పరిశ్రమల్లో విని యోగిస్తారు?
   ఎ) విద్యుత్ పరికరాల తయారీ
   బి) బ్యాటరీల తయారీ  సి) సిమెంటు తయారీ
   డి) చమురు శుద్ధి కర్మాగారాలు
9. బంగారాన్ని నగల తయారీకి వాడటానికి ఏ ధర్మం ఉపయోగపడుతుంది?

SAKSHI

ఎ) సంపూర్ణాంతర పరావర్తనం  బి) మాలియబిలిటీ

సి) దృఢత్వం  డి) డక్టిలిటీ

**జవాబులు**

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| B | A | C | B | D | C | A | B | D |

**భారతదేశంలో కింది సూచించిన ఏ ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్నాయి?**

ఎ) ఫెర్రస్ లోహాలు  బి) నాన్‌ఫెర్రస్ లోహాలు

సి) అలోహాలు  డి) రిఫ్రాక్టరీ ఖనిజాలు

**సమాధానం : ఎ**

ఇనుము, మాంగనీస్, బాక్సైట్, క్రోమైట్ ఫెర్రస్ లోహాల తరగతికి చెందిన ఖనిజాలు. వీటి నిలువలు విస్తారంగా ఉన్నాయి. ఇవి నాణ్యమైనవి కూడా. వీటిని మనం ఎగుమతి చేస్తున్నాం. హెమటైట్ రకానికి చెందిన మేలిరకపు ఇనుప ఖనిజాన్ని మనం జపాన్, చైనా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. రాగి, సీసం, జింక్ వంటి నాన్‌ఫెర్రస్ లోహ ధాతువుల నిల్వలు భారతదేశంలో చాలా తక్కువ. ఇవి నాసిర కమైనవి కూడా. మనం ఈ ఖనిజాలకు దిగుమతుల పై ఆధారపడుతున్నాం. యూఎస్ఏ నుంచి శుద్ధి చేసిన రాగిని దిగుమతి చేసుకుంటున్నాం.

**జతపరచండి?**

ఎ) రామగిరి 1) యురేనియం

బి) జాదుగుడా  2) ఇనుము

సి) బైలడిల్లా 3) బంగారం

డి) ఖేత్రి  4) రాగి

**సమాధానం : సి**

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| ఎ) | 1 | 3 | 4 | 2 |
| బి) | 1 | 3 | 2 | 4 |
| సి) | 3 | 1 | 2 | 4 |
| డి) | 3 | 1 | 4 | 2 |

ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం జిల్లాలో రామగిరిలో బంగారం ఖనిజ నిల్వలున్నాయి. కానీ వీటిని ప్రస్తుతం వెలికి తీయటం లేదు. భారతదేశంలో వాణిజ్య అవసరాల కోసం బంగారం వెలికి తీస్తోంది కేవలం కర్ణాటకలో హట్టి నుంచి మాత్రమే. కోలార్ గనులను కేవలం పరిశోధనావసరాలకు మాత్రమే వినియోగిస్తున్నారు. జార్ఖండ్‌లోని జాదుగుడా ప్రధాన యురేనియం ఉత్పత్తి కేంద్రం. మేఘాల యలోని

SAKSHI

ఖాసి కొండలలో 'డొమియోస్టేట్' వద్ద కూడా యురేనియం తవ్వకాలు జరిగాయి. ఆంధ్ర ప్రదేశ్‌లోని నల్గొండ, కర్నూలు జిల్లాల్లో కూడా యురేనియం నిల్వలున్నాయి. ఇక్కడ యురేనియం గనులను ప్రారంభించటానికి UCIL ప్రయత్నం చేస్తోంది.

**ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లలో తూర్పు కనుమలలో ఏ ఖనిజ నిల్వలు విస్తారంగా ఉన్నాయి?**

ఎ) హెమటైట్ బి) బాక్సైట్

సి) క్యూప్రైట్ డి) సున్నపురాయి

**సమాధానం : బి**

భారతదేశంలో మొత్తం బాక్సైటు నిల్వలలో సుమారు 80 శాతం ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లలో తూర్పు కనుమలలో కేంద్రీకృతమై ఉన్నాయి. ఒరిస్సా బాక్సైటు నిల్వలను వెలికి తీస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం ఎజెన్సీ ప్రాంతాలోని నిల్వలను పర్యావరణ కార ణాల రీత్యా ఇంకా వెలికి తీయటం లేదు. ఇటీవలే జిందాల్ కంపెనీకి ఈ ప్రాంతంలో బాక్సైట్ గనుల ను ప్రారంభించటానికి ప్రభుత్వం అనుమతించింది.

**కింద సూచించిన ప్రదేశాలలో బొగ్గుగనుల కేంద్రాలను గుర్తించండి?**

1) ఇల్లందు 2) భూపాలపల్లి

3) సత్తుపల్లి 4) మందమర్రి

ఎ) 1,2 బి) 1,2,3

సి) 1,2,4 డి) పైవన్నీ

**సమాధానం : డి**

ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి లోయలోని గోండ్వానా యుగానికి చెందిన అవక్షేప శిలల్లో బొగ్గు నిక్షేపాలున్నాయి. దీనిని సింగరేణి బొగ్గు క్షేత్రంగా పిలుస్తారు. ఈ బొగ్గు క్షేత్రం ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో విస్తరించి ఉంది. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, గోదావరిఖని, మందమర్రి ప్రధాన గని కేంద్రాలు. వరంగల్ జిల్లాలో భూపాలపల్లి, ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి వద్ద ఇటీవలే బొగ్గు గనులను ప్రారంభించారు. ఖమ్మం జిల్లా చర్ల ప్రాంతంలో నిల్వల తవ్వకాలు ఇంకా ప్రారంభం కాలేదు.

పరిశ్రమల అంశంలో ప్రశ్నలు, పరిశ్రమల ఉనికి, వాటి ముడిఖనిజాల లభ్యత, సమస్యలు మొదలైన విషయాల మీద ఉండవచ్చు. ఇందులో సమకాలీన అంశాల మీద దృష్టి కేంద్రీకరించాలి.

**భారతదేశంలో ఇనుము-ఉక్కు కర్మాగారాల ఉనికి ప్రధానంగా ఏ ముడి వస్తువు లభ్యతపై ఆధారపడి ఉంది?**

ఎ) ముడి ఇనుము బి) బొగ్గు

సి) సున్నపురాయి డి) మాంగనీసు

**సమాధానం : ఎ**

భారతదేశంలోని సమీకృత ఉక్కు కర్మాగారాలన్నీ (ఒక్క విశాఖపట్నం మినహా) ఇనుప ఖనిజం లభించే ప్రాంతాల్లోనే స్థాపించారు. విశాఖపట్నం, భద్రావతి, భిలాయ్, రూర్కెలా కర్మాగారాలకు సమీపంలో బొగ్గు క్షేత్రాలు లేవు. ప్రైవేట్ రంగంలో రెండు సమీకృత కర్మాగారాలున్నాయి. అవి 1) జంషెడ్‌పూర్ 2) తొరంగల్ (కర్ణాటక). దక్షిణా కొరియాకు చెందిన POSCO (పోహాంగ్ స్టీల్ కంపెనీ), టాటాస్టీల్స్, మిట్టల్ స్టీల్స్ ప్రైవేట్ రంగం లో కొత్తగా సమీకృత ఉక్కు కర్మాగారాలను ఒరిస్సాలో ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం అనుమతి నిచ్చింది. అయితే స్థానిక ప్రజల నుంచి వీటి ఏర్పాటుకు వ్యతిరేకత ఎదురవుతోంది.

**ఆంధ్రప్రదేశ్‌లో కింది ప్రదేశంలో కాగితం కర్మాగారం లేదు?**

ఎ) సారపాక బి) రాజమండ్రి

సి) తణుకు డి) సిర్పూర్

**సమాధానం : సి**

భద్రాచలం సమీపంలో సారపాక, రాజమండ్రి, ఆదిలాబాద్ జిల్లాలో సిర్పూర్ (కాగజ్‌నగర్)లలో పెద్ద కాగితం కర్మాగారాలున్నాయి. తణుకులో చక్కెర కర్మాగారం (ఆంధ్రాషుగర్స్) ఉంది.

**జతపరచండి?**

ఎ) ఏటికొప్పాక 1) కరీంనగర్

బి) పెంబర్తి 2) కొయ్యబొమ్మలు

సి) ఫిలిగ్రీ 3) గ్రానైట్

డి) చీమకుర్తి 4) ఇత్తడి సామాగ్రి

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| ఎ) | 4 | 2 | 3 | 1 |
| బి) | 4 | 2 | 1 | 3 |
| సి) | 2 | 4 | 3 | 1 |
| డి) | 2 | 4 | 1 | 3 |

**సమాధానం : డి**

పై ప్రశ్నలో చీమకుర్తి (ఒంగోలు జిల్లా) నాణ్యమైన గెలాక్సీ నల్ల గ్రానైట్ నిల్వలకు ప్రసిద్ధి. మిగిలినవి హస్తకళల కేంద్రాలు. ఇవేకాక మార్కాపురంలో పలకల పరిశ్రమ, కొండపల్లి, నిర్మల్‌లలో బొమ్మల తయారీ, నర్సాపురంలో లేసుల తయారీ జరుగు తోంది. ఫిలిగ్రీ అంటే వెండి నగిషీలు.